సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- విద్యార్థులు ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తలు పాటించాలి
- మోసానికి గురైతే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలి
- ఆన్‌లైన్‌లో ట్రాప్.. సోషల్ మీడియా పరిచయాలపై జాగ్రత్త
- మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి



మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 4, ప్రభాతవార్త: సైబర్ జాగృక్త దివస్ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, మహబూబ్ నగర్ జిల్లా పోలీస్‌శాఖ సమన్వయంతో బుధవారం మహబూబ్ నగర్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇంటర్నెట్, సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగుతోందని, ముఖ్యంగా మహిళా విద్యార్థినులు ఆన్‌లైన్ వేదికలలో అపరిచిత వ్యక్తుల తో పరిచయాలు పెంచుకునే సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండా లని సూచించారు. సైబర్ నేరగాళ్లుముఖ్యంగా యువతులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా ద్వారా పరిచయం చేసుకోవడం, స్నేహం పేరుతో నమ్మకం కలిగించడం, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలు సేకరించడం, బెదిరించి డబ్బులు డిమాండ్ చేయడం వంటి పద్ధతులకు పాల్పడుతున్నారని వివరించారు. విద్యార్థినులు తమ వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు, ఫోన్ నంబర్లు, చిరునామా, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని అపరిచిత వ్యక్తులతో పంచుకోకూడదని, సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లు, టూఫ్యాక్టర్ అథెంటికేషన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, ఎవరికీ ఓటీపీ , బ్యాంకు వివరాలు, యూపీఐపిన్ తెలియజేయవద్దని, ఆన్‌లైన్‌లో ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా లేదా అసభ్యకర సందేశాలు పంపినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

స్పందించడమే అత్యంత కీలకం: సైబర్ ఆర్థిక మోసానికి గురైనప్పుడు మొదటిగంటను గోల్డెన్ అవర్‌గా పరిగణించాలని, మోసం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు -4లో..

అక్షర జ్ఞానం కలిగి ఉండాలి

- మహిళలు అక్షరాస్యులైనప్పుడే కుటుంబం, సమాజం మరింత అభివృద్ధి
- చదువుకు వయసుతో సంబంధం లేదు
- కాంగ్రెస్ హయాంలోనే సంక్షేమం
- రాష్ట్ర ఎక్సైజ్, అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మహిళలకు పలకలు, బలపాలు అందజేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



పాన్‌గల్, నవంబరు 4 ప్రభాతవార్త : ప్రజా రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి,శాగాపూర్, దావుత్ ఖాన్‌పల్లి, రాయిని పల్లి గ్రామాలలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కేతేపల్లి గ్రామంలో కురువ సంఘం భవన నిర్మాణానికి, దావుత్ ఖాన్ పల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి,రాయినిపల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో గ్రామ మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం రావాలని,రోజూ ఉదయం గంట, సాయంత్రం గంటపాటు ప్రత్యేక తరగతులు నిర్వహించి పోత్సహించాలని గ్రామ సర్పంచులను కోరారు.మహిళలు అక్షరాస్యులైన ప్పుడే కుటుంబం,సమాజం మరింత అభివృద్ధి చెందు తాయని అన్నారు.తెల్లరాళ్లపల్లి గ్రామంలోని నిరక్షరాస్య మహిళలకు చదువు నేర్చుకునేందుకు మంత్రి పలకలు, బలపాలు పంపిణీ చేశారు. వీటి కొనుగోలుకు మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. చదువు నేర్పించేందుకు గ్రామాల్లో యువకులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. ఉపాధ్యాయులను నియమించాలని ఇందుకు గాను తనవంతుగా 20 వేల ఆర్థిక సహాయంను అందించారు. చదువుకు వయసుతో సంబంధం లేదని, మహిళల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు మరో ప్రోత్సాహకాన్ని ప్రకటించారు. చదవడం, రాయడం ముందుగా నేర్చుకునే మహిళకు రూ.5 వేల నగదు బహుమతి అందజేస్తామని మంత్రి ప్రకటించారు.కొత్తగా ఏర్పాటైన నూతన సబ్సేషన్ లలో ఆపరేటర్లను నియమించాలని కేతేపల్లి లో సిపిఐ నాయకులు మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ కార్తీక్ రావు,ఎంపీడీవో గోవిందరావు,మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జడ్పీటీసీ రవికుమార్,మాజీ విండో వైస్ చైర్మన్ భాస్కర్ యాదవ్, విండో డైరెక్టర్ ఉస్మాన్ ఆయా గ్రామాల సర్పంచులు జంబులయ్య,భూతగాళ్ళ రమేష్, భూషమ్మ,స్వప్న,హేమాద్రి నాయుడు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జయమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము యాదవ్,బ్రహ్మయ్య, పెద్ద బాలరాజు మధుసూదన్ రెడ్డి,పుల్లారావు, నరేందర్ గౌడ్ చిన్న బాలరాజు యాదవ్,వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



వాహనాలలో గొర్రెలు, మేకల్ని తరలిస్తున్న గొర్రెలకాపరులు

మేతకు కొరత.. గాసం కోసం పరుగులు!

- ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేశిస్తున్న మూగ జీవాల పోషకులు

భూత్పూర్, నవంబరు 4, ప్రభాతవార్త: ఎల్‌నినో ప్రభావం కేవలం మనుష్యులపైనే కాదు..జీవాల మీద చూపుతోంది.ఉన్న ఊళ్లో మేత, తాగునీరు కరువై మేకలు,గొర్రెల పెంపకందార్లు ప్రత్యామ్నాయ మార్గా ఆన్వేశిస్తున్నారు.ఇదే కోవలలో మహబూబ్‌నగర్ రూరల్ పరిధిలోని చౌదర్‌పల్లికి చెందిన దాదాపు పది మంది ఒక్కొక్కరు వంద నుంచి వందయాభై వరకు కల్గి ఉన్న మేకలు,గొర్రెలకాపరులు డీసీఓ,లారీ తదితర వాహనాలలో తమ గొర్రెలు,మేకలను తరలిస్తున్నారు. ఉన్న ఊళ్లో మేత కరువై చేసేది దిక్కులేని దుస్థితిలో వీరు తమకు చెందిన దాదాపు వెయ్యికి పైగా గొర్రెలు,మేకల్ని మహబూబ్‌నగర్ రూరల్ ఏరియా నుంచి నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర,ఇతర అటవీ ప్రాంతాలకు మేత, తాగునీటి కోసం తరలిస్తున్నట్లు గొర్రెలకాపరులు శివయ్య,నాగేశ్, రాము, రాజు తదితరులు చెబుతున్నారు.నాలుగైదు వాహనాలలో గొర్రెల్ని తరలిస్తున్నది గమనించిన జిల్లా రవాణాశాఖ అధికారులు వెంబడించి వాహనాలను భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ ఏడో వార్డు శివారు రాజీవ్ స్వగృహ వద్ద ఆపి విచారించగా, తాము అక్రమంగా అమ్ముకోడానికి తరలించడంలేదని, తమ జీవాల మేత,తాగునీటికి ఇబ్బందులేర్పడి మేత ఉన్న ప్రాంతాలకు వాహనాలలో తరలిస్తున్నట్లు గొర్రెల కాపరులు చెకింగ్ అధికారులకు సమాధానమిచ్చారు.

మేత లేకే తీసుకెళ్లున్నాం : శివయ్య, గొర్రెలకాపరి



తమ గ్రామం,ప్రాంతంలో తమ జీవాలకు మేత కరువై అల్లాడుతున్నా యని,వీటి దుస్థితి చూడలేక తామందరం తమ జీవాలను ఇతర జిల్లాలకు తరలిస్తున్నామన్నామని గొర్రెలకాపరి శివయ్య తెలిపారు.

విధిలేక జీవాలను రలిస్తున్నాం : రాము, గొర్రెలకాపరి



జీవాలకు తమ ప్రాంతంలో మేత దొరకడంలేదని, విధి లేని పరిస్థితుల్లో తమ జీవాలను ఇతర జిల్లాలు, ప్రాంతాలకు తరలించాల్సి వస్తోందని మరో గొర్రెల కాపరి రాము అన్నారు. కాలమైతే తిరిగి తమ జీవాలను తిరిగి తమ ఊరిగి తీసుకొస్తామని రాము స్పష్టం చేశారు.

రంగాపూర్‌లో దొంగల హల్‌చల్

- తొమ్మిది ఇండ్లలో చోరీ



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐ ఓడి రమేష్

పెబ్బేరు, నవంబరు 4 ప్రభాతవార్త: పెబ్బేరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు హల్చల్ సృష్టించి దోపిడీలకు పాల్పడ్డ సంఘటన చోటుచేసుకుంది. బాధితులు పోలీసులు తెలిపిన ఘటన వివరాల్లోకి వెళితే తాళాలు వేసిన 9 ఇండ్లలో చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో బీరువాలు పగలగొట్టి ఐదు గ్రాముల బంగారం అయిదు వేల నగదు దొంగలించగా, బిరికి బీచ్ అన్న ఇంట్లో సుమారు 10 గ్రాముల వెండి ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్లినట్లు వారు తెలిపారు. మిగతా ఇండ్లలో తాళాలు పగలగొట్టి ఇంట్లోనే వస్తువులను చిందరవందర చేసి వారికి నచ్చిన వస్తువులను ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోడీ రమేష్ ఎస్సై వెంకటేష్ గౌడ్‌లు తెలిపారు. సంఘటన స్థలానికి క్లూస్ టీంను రప్పించి సంబంధిత వివరాలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు . దొంగలను త్వరలోనే పట్టుకుంటామని వారు తెలిపారు. దొంగతనానికి అనుకూలమైన జాతీయ రహదారి 44వ జాతీయ రహదారికి రంగాపూర్ గ్రామం ఆనుకుని ఉండడంతో మధ్య రాత్రి లారీలలో దిగి దొంగతనాలకు పాల్పడి వెంటనే మరో లారీ ఎక్కి పరారవుతున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీంతో దొంగలు పట్టుబడకుండా చాకచక్యంగా తప్పించుకుంటున్నారు. పోలీసులు మధ్య రాత్రి వేళ జాతీయ రహదారిపై గస్తీ నిర్వహిస్తే దొంగతనాలను అరికట్టవచ్చని గ్రామస్తులు అంటున్నారు.

గ్రామ సమస్యలు, అభివృద్ధి పనులపై కలెక్టర్ ఆరా

- ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి సక్రమంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి
- గ్రామంలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- పోమాల్ గ్రామ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



పోమాల్ గ్రామంలో పర్యటిస్తున్న కలెక్టర్ ఖుష్బూ గుప్తా

తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు

- ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయాలి
- జడ్పర్ల మున్సిపాలిటీలో పర్యటించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



రైతు మేళా ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

- రైతు మేళాకు రైతుల తరలింపునకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 4 ప్రభాతవార్త: రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న రైతు మేళాకు నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో రైతులను తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 9వ తేదీన కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రైతు మేళాకు జిల్లా రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి సురేంద్రమోహన్ రాష్ట్రం లోని వివిధ జిల్లాల కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతు మేళా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి రైతులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని, రైతులు సకాలంలో మేళాకు చేరుకునేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వివరించారు.అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ రైతుల రవాణా కోసం అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా రైతుల తరలింపునకు ప్రణాళిక రూపొందించి, ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను సమన్వయబాధ్యతలతో నియమించాలని సూచించారు. రైతు లకు రవాణా, భోజనవసతి, తదితర సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు.రైతుమేళాకు వెళ్లేబస్సుల వివరాలు,బయలుదేరే సమ యాలు, పికప్ పాయింట్లు, ప్రయాణించే రైతుల సంఖ్య తదితర వివరాలను సంబంధిత యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. వ్యవ సాయ శాఖ అధికారులు, ఇతర శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులకు కార్యక్రమ వివరాలను తెలియజేసి,పెద్దసంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.లైజనింగ్ అధికారులు బస్సు సిబ్బందితో నిరంతరం సమ స్వయం చేసుకుంటూ, బస్సులు బయలుదేరినప్పటి నుంచి గమ్యస్థానానికి చేరుకునే వరకు పర్యవేక్షించాలని కలెక్టర్ఆదేశించారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ పాయింట్ ఏర్పాటు చేసి, రైతుల ప్రయాణం సజావుగా సాగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతు మేళా విజయ వంతానికి సంబంధిత శాఖల అధికారులు సమష్టిగా కృషి చేస్తూ, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్‌రావ్, ఆర్టీసీ డిఎంఆదగిరి, పిడి డిఆర్డిఎ చిన్న ఓబులేసు, ఎల్డిఎం చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

పంట నష్టాలతో రైతుల విలవిల

- కరువు ప్రకటించినా అధికారుల్లో చలనం ఏదీ?
- వ్యవసాయ శాఖ అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

నర్వ, నవంబరు 4 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించడంతో పాటు జిల్లాలోని మొత్తం 11 మండలాలను కరువు మండలాలుగా గుర్తించింది. ఈ మేరకు జిల్లా స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ నర్వ మండలంలో మాత్రం క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్వ మండలంలో మొత్తం 20 గ్రామాలు ఉండగా, దాదాపు అన్ని గ్రామాల్లోనూ రైతులు పంట నష్టాలను ఎదుర్కొంటున్నారు. సమయానికి వర్షాలు కురవక పోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం, బోర్లలో నీరు తగ్గిపోవడం, సాగునీటి కొరత కారణంగా రైతులు సాగు చేసిన పంటలు ఎండి పోయాయి. ఎకరాలకు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు.

కరువు ప్రకటనకే పరిమితమా.. రైతుల కష్టాలు కనిపించడం లేదా?: ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.నర్వ మండలంలోని 20 గ్రామాల్లో పంట నష్టాలు సంభవిస్తుంటే అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట పొలాలను పరిశీలించకపోవడంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కరువు పరిస్థితులపై ప్రభుత్వం స్పందించినా క్షేత్రస్థాయిలో అధికారులు స్పందించ కపోతే నష్టపోయిన రైతులకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు.



నేలకొరిగిన వరి పంట



వర్షాభావంతో ఎండిపోయిన వరి పొలము

గ్రామాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేయాలి: ఇప్పటికైనా వ్యవసాయ శాఖ,రెవెన్యూ శాఖ అధికారులు మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించాలని,ప్రతి గ్రామంలో పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి నివేదించాలని రైతులు కోరుతున్నారు. అర్హులైన రైతులకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం,కరువు సహాయక చర్యలు అందేలా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. కరువు మండలంగా ప్రకటించినంత మాత్రాన రైతుల కష్టాలు తీరవు క్షేత్రస్థాయిలో అధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు న్యాయం చేసినప్పుడే ప్రభుత్వ ప్రకటనకు సార్థకత చేకూరుతుందని రైతులు పేర్కొంటున్నారు.

రేపటి నుంచి గ్రామాల్లో పర్యటించి పంట నష్టాల పరిశీలన..

అఖిల రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, నర్వ

ఈ విషయంపై నర్వ మండల వ్యవసాయ అధికారిణి అఖిల రెడ్డిని వివరణ కోరగా.. ఈరోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని తెలిపారు. మండలంలోని గ్రామాల్లో క్రాప్ డిటైల్స్ (పంటల వివరాలు) ఆన్లైన్లో నమోదు చేయడం పూర్తయిందని పేర్కొన్నారు. రేపటి నుంచి గ్రామాల్లో పర్యటించి పంట నష్టపోయిన రైతులను గుర్తించి, వారి పంట పొలాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తామని తెలిపారు. పంట నష్టాల వివరాలను సేకరించి సమగ్ర నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తామని వెల్లడించారు.

డిజిటలైజేషన్‌తో పారదర్శకత

- మహబూబ్ నగర్ రెవెన్యూ అధికారి ఎ. నిర్మల
- ఉద్యోగులకు మూడు రోజుల శిక్షణ

మహబూబ్‌నగర్, నవంబరు 4 ప్రభాతవార్త : ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, ఉద్యోగుల పనితీరు సామర్థం పెంపొందించడంతో పాటు పేపర్‌లెస్ పాలనను ప్రోత్సహించేందుకు ఉద్యోగులకు డిజిటల్ విధానాలపై శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎ.నిర్మల తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల డిజిటలైజేషన్‌లో భాగంగా నవంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె ప్రారంభించారు.ఈ శిక్షణలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు డిజిటల్ మాడ్యూల్స్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ ఎ.నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఉద్యోగులందరికీ డిజిటల్ విధానాలపై శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో కార్యాలయాల్లో ఒకరి నుంచి మరొకరికి ఫైళ్లను కాగితాల రూపంలో పంపించాల్సి వచ్చేదని, ప్రస్తుతం డిజిటల్ విధానం ద్వారా ఉద్యోగులు తమ స్థానాల్లోనే ఉండి ఫైళ్లను ఒకరి నుంచి మరొకరికి ఆన్‌లైన్‌లో పంపించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. నవంబర్ 15 నుండి అన్ని ప్రభుత్వ శాఖల్లో పేపర్ లెస్ విధానం అమలు కానుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ శాఖకు సంబంధించిన విధులు, అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక డిజిటల్ మాడ్యూల్స్ రూపొందించినట్లు చెప్పారు. రెవెన్యూ శాఖలో పంచనామాలు, మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర సేవలకు సంబంధించిన కార్యకలాపాలు, ఇంజినీరింగ్ శాఖలో ఆ శాఖకు సంబంధించిన పనులు ,అని ప్రభుత్వ శాఖల పరిధిలోనే డిజిటల్ విధానంలో నిర్వహించుకునేలా వ్యవస్థను రూపొందించినట్లు తెలిపారు. ఉద్యోగులందరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని డిజిటల్ విధానాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి,జిల్లా ట్రెజరీ అధికారి బి.శ్రీనివాస్, పిఏఓ వి.ఎస్ చంద్రశేఖర్, ఇతర అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, హాజరైన అధికారులు



కాంగ్రెస్‌లో ఖద్దర్ చొక్కాలకు ప్రాధాన్యతా?!

- జెండా మోసిన కార్యకర్తలకు దక్కని గుర్తింపు!
- గ్రామస్థాయి నాయకుల్లో రోజురోజుకూ పెరుగుతున్న నిరుత్సాహం
- పార్టీ శ్రేణులను సమన్వయం చేసే నాయకుడే కరువయ్యారా?
- గ్రామగ్రామాన గ్రూపుల గోల వర్గపోరుతో సతమతం
- కొత్త, పాత నాయకుల మధ్య సమసిపోని విభేదాలు
- అధికారంలో ఉన్నా కార్యకర్తలకు అందని రాజకీయ ప్రాధాన్యం

4 లో..

దేశ సేవలో మూడు దశాబ్దాలు..

సుబేదార్ గోపాల్‌కు ఘన వీడ్కోలు

రథయాత్ర, బైక్ ర్యాలీతో సైనికుడికి అపూర్వ స్వాగతం

నవాబుపేట,నవంబరు 4, ప్రభాతవార్త: దేశ రక్షణే లక్ష్యంగా మూడు దశాబ్దాల పాటు సరిహద్దుల్లో విధులు నిర్వహించి, సైనిక సేవల నుంచి పదవీ విరమణ చేసిన సుబేదార్ గోపాల్‌కు మండల ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు.నవాబుపేట మండల పరిధిలోని జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన సుబేదార్ గోపాల్ పదవీ విరమణ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజా ప్రతినిధులు,యువకులు,కుటుంబసభ్యులు,బంధుమిత్రులు,ఆప్తులు,శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనసన్మానం చేశారు.ఈకార్యక్రమంలో సుబేదార్ గోపాల్ తల్లి లక్ష్మమ్మ, భార్య మల్లేశ్వరి,అన్నదమ్ములు రాములు, శ్రీను, రవి, కానిస్టేబుల్ ఆనంద్, ముఖ్య అతిథి బీజేపీ రాష్ట్రనాయకురాలు బాలా త్రిపురసుందరి, గ్రామ సర్పంచ్ శివకుమార్, మాజీ సర్పంచ్ వెంకటేష్, డిప్యూటీ సర్పంచ్ ముష్టి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ నరసింహులు, కాంగ్రెస్ నాయకులు రవి, జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు గుడిసె బాలయ్యతో పాటు బంధుమిత్రులు, ఆప్తులు, శ్రేయోభిలాషులు, యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోపాల్

గ్రామాలలో పారిశుద్ధ పనులు చేపట్టాలి

సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం

అమరచింత నవంబరు 4, ప్రభాతవార్త: గ్రామాలలో పారిశుద్ధ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పల్లె బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం అమరచింత మండలంలోని కొంకని వాని పల్లె గ్రామంలో సిపిఐ బృందం పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి, అబ్రహం మాట్లాడుతూ, గ్రామాలలో అధికారులు, గ్రామ సర్పంచులు పారిశుద్ధ పనులు చేపట్టకపోవడం వల్ల డ్రైనేజీ కాలువలో మురుగునీరు వల్ల దోమలు విపరీతంగా పెరిగాయని ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో పారిశుద్ధ పనులు చేపట్టాలని అలాగే వీధిలైట్లు, ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రజలు సమస్యలను చెప్పాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గొల్ల అంజి, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, వెంకటేశ్వర్ రెడ్డి, కురుమూర్తి, సంధ్య, మన్నెమ్మ, వెంకటమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరం

డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఫారం18 దరఖాస్తుల స్వీకరణ

వనపర్తి,నవంబరు4, ప్రభాతవార్త : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తూ వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) కార్యాలయంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ప్రత్యేక నమోదు శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ నేతృత్వంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖకు చెందిన అర్హులైన అధికారులు, వైద్యులు, ఉద్యోగుల నుంచి ఫారం18 ద్వారా దరఖాస్తులు స్వీకరించారు.పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శ్రీకాంత్ కోరారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల ఓటు కీలకమని, ప్రజారోగ్య పరిరక్షణలో నిరంతరం సేవలందించే వైద్యశాఖ సిబ్బందికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు అనిల్, శివ, స్థానిక ప్రతినిధులు, డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిసెంబర్ 15న నిరవధిక సమ్మెలోకి ఆశా వర్కర్లు

మక్తల్, నవంబరు 4 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ప్రకటించింది. ఈ మేరకు మక్తల్ మండలంలోని కర్ని పీహెచ్ సీలో ఆశా వర్కర్లతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ సీఐటీయూ, బీఆర్టీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కర్ని పీహెచ్ సీ డా. శ్వేతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గోవింద్ రాజ్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదని, అయినా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కనీస వేతనం అమలు చేయాలన్న ఆలోచన చేయడం లేదన్నారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు ఎన్ని రోజులైనా సమ్మెలో ఉండడానికి ఆశా కార్యకర్తలు సిద్ధపడాలని కోరారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అధ్యక్షురాలు గోవిందమ్మ, నాగమ్మ, యశోద, అమీనా బేగం, ఇందిరా, ఏ సుజాత, లక్ష్మి, పార్వతమ్మ, వెంకటమ్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.



డా.శ్వేతకు వినతి పత్రం అందజేస్తున్నలు ఆశాలు

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి

కోయిలకొండ నవంబరు 4 ప్రభాతవార్త : కోయిలకొండ మండలంలో నిర్వహించే పశు వైద్య శిబిరాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని అభంగ పట్టణం గ్రామంలో గల పశు ఆరోగ్య ఉపకేంద్రంలో పశు వైద్యశిబిరం నిర్వహించారు.పశువుల సంరక్షణకోసం రైతులు తమ వ్యవసాయ భూములలోనే పశుగ్రాసాన్ని పెంచేందుకు ఉచిత విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేయడం జరుగుతుందని ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూగ జీవాలను కాపాడుకునేందుకు రైతులు కృషిచేయాలన్నారు.అనంతరం పశు వైద్యాధికారులు పశువులకు ఉచిత గర్భకోశవ్యాధుల చికిత్స నిర్వహించారు.దూడలకు నట్టల నివారణ మందులను తాపించారు. పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. పశువుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పశు వైద్యాధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేందర్, అభంగపట్నం వి ఎల్ వో చందర్, పశు వైద్య సిబ్బంది హర్షవర్ధన్, జి సురేందర్, సతీష్ శిక్షణ వైద్యాధికారులు, గోపాల మిత్రులు బి వెంకట్ నారాయణ, రామకృష్ణ ,రాములు, రామకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ జడ్జి రాకతో సంతోషంలో న్యాయవాదులు

మక్తల్, నవంబరు 4 ప్రభాతవార్త : మక్తల్ కోర్టుకు రెగ్యులర్ జడ్జిగా అవినాష్ ను పూర్తి స్థాయిలో కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడటంతో మక్తల్ న్యాయవాదులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మక్తల్ న్యాయవాదులు జిల్లా న్యాయమూర్తులను, జిల్లా బార్ అసోసియేషన్ ను కలిసి మిఠాయిలు తినిపించి ధన్యవాదాలు తెలిపారు.డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు, జూనియర్ సివిల్ జడ్జి అవినాష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్ లను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఇకపై మక్తల్ లో పూర్తి స్థాయిలో వారంలో అన్ని పని దినాల్లో జడ్జి అందుబాటులో ఉంటారని న్యాయవాదులు చెప్పారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, చెన్నారెడ్డి, మక్తల్ కోర్టు అడ్వకేట్స్ అడ్ హక్ కమిటీ అధ్యక్షుడు తిమ్మన్న అడ్వకేట్, నర్సిములు, రాజశేఖర్, రవికుమార్ గౌడ్, భరత్ కుమార్, మహేష్, మోహన్, పొర్ల ఆనంద్, శివ కుమార్, దేవసూగురు సునీత, సతీశ్ కుమారి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష!

రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : సీఐ రఘువీర్ రెడ్డి

వెల్దండ, నవంబరు 4 ప్రభాతవార్త : మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి హెచ్చరించారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మండలంలోని హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారిపై పెద్దాపూర్ వద్ద సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

అక్షర పోరాటం పుస్తక ఆవిష్కరణ

జడ్చర్ల, నవంబరు 4, ప్రభాతవార్త : పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ రచించిన బీసీల హక్కుల సాధనకై అక్షర పోరాటం పుస్తకాన్ని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా విలేకరుల బృందం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టులు కృష్ణ, సురేందర్ మాట్లాడుతూ బీసీ సమాజం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలను అక్షర రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. బీసీలకు రాజ్యాంగ బద్ధంగా లభించాల్సిన హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర కార్యదర్శి రఘునందన చారి, మండల అధ్యక్షులు గొడుగు నరసింహులు, సురభి విజయకుమార్, శివశంకర్, లింగంపేట్ శేఖర్, గోపాల్, చెన్నయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోమాల్ గ్రామంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

గ్రామ సమస్యలు, అభివృద్ధి పనులపై ఆరా

నవాబుపేట,నవంబరు4,ప్రభాతవార్త:నవాబుపేట మండల పోమాల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మికంగా పర్యటించి గ్రామంలోని వివిధ ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, గ్రామపంచాయతీ భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన,మౌలిక వసతులు, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య సేవలపై సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు సక్రమంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ప్రజలకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.అనంతరం గ్రామ సర్పంచ్ కవిత నరేష్‌తో మాట్లాడి గ్రామంలోని సమస్యలు, ప్రజల అవసరాలపై ఆరా తీశారు. గ్రామంలో చిన్నారుల సంఖ్యకు అనుగుణంగా మరో అంగన్‌వాడీ కేంద్రం అవసరమని సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, దీనిపై కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.



అంగన్‌వాడి చిన్నారులతో కలెక్టర్ ఖుష్బూ గుప్తా

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావడంతో పాటు గ్రామాల్లో విద్య, వైద్యం, పారిశు ద్ధం మెరుగుపడేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనతో గ్రామంలోని ప్రభుత్వ సంస్థల పనితీరుపై అధికారుల్లో మరింత బాధ్యత పెరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు, గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు

ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయాలి

జడ్చర్ల మున్సిపాలిటీలో పర్యటించిన

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

జడ్చర్ల,నవంబరు4,ప్రభాతవార్త:రానున్నరోజుల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. జడ్చర్ల మున్సిపాలిటీలో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు చేపట్టిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను స్థానికసంస్థల అదనపుకలెక్టర్ మధుసూదన్ నాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడిన సమయంలో కొన్ని వార్డులకు తాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతు పనులను ఆయన మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు. అలాగే బోరుబావుల పునరుద్ధరణ, పాత తాగునీటి వనరులను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చే పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి,



పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులను

పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పటికీ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జంతు జనన నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు

చెత్త వేరు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలి

డంపింగ్ యార్డులో పటిష్ట నిర్వహణ వ్యవస్థ ఉండాలి

వనపర్తి, నవంబరు 4, ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కల జనన నియంత్రణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన అన్ని మౌలిక, వైద్య సదుపాయాలను ఒకే చోట ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు.బుధవారం నాగవరం శివారులోని జంతు జనన నియంత్రణ కేంద్రం, డంపింగ్ యార్డును అయన సందర్శించి అక్కడి నిర్వహణ తీరును పరిశీలించారు. తొలుత జంతు జనన నియంత్రణ కేంద్రంలో వీధి కుక్కలకు నిర్వహిస్తున్న శస్త్రచికిత్సలు, అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జంతు జనన నియంత్రణ కార్యక్రమాలను సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా అవసరాలకు సరిపడా వైద్య, మౌలిక సదుపాయాలను ఒకే ప్రాంగణంలో సమకూర్చాలని ఆదేశించారు.అనంతరం డంపింగ్ యార్డును పరిశీలించిన ఆమె.. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, నిర్వహించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వ్యర్థాల నిర్వహణ



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు

కు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, డంపింగ్ యార్డును క్రమబద్ధంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ఇటీవల డంపింగ్ యార్డులో జరిగిన అగ్నిప్రమాద ప్రాంతాన్ని సైతం పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యర్థాల నిల్వ, నిర్వహణలో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిరోధక తనిఖీలు..

నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులపై

చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

వడ్డేపల్లి నవంబరు4,ప్రభాతవార్త:పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో భాగంగా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వినియోగంపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలమేరకు మున్సిపల్ అధికారులు పట్నంలోని పలు వాణిజ్య సముదాయాలు, దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇతనికేల సందర్భంగా ప్రభుత్వం నిషేధించిన ఒకసారి మాత్రమే వాడే ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్లాస్టిక్ సామాగ్రిని విక్రయిస్తున్నట్లు మరియు వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ ఉపయోగిస్తున్న పలువురు దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే వారి వద్ద ఉన్న నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టామని ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణానికి ప్రజల ఆరోగ్యానికి తీవ్ర విఘాతం కలుగుతోందని స్పష్టం చేశారు. ఇకపై కూడా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎవరైనా నిషేధి



దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

త ప్లాస్టిక్ను విక్రయించిన లేదా వాడిన చట్టమైన చర్యలతో పాటు భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు వ్యాపారులు వినియోగదారులు ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా కాగితం, బట్ట సంచులను ఉపయోగించి మున్సిపాలిటీని స్వచ్ఛంగా ఉంచడంలో సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఇతనికి కార్యక్రమంలో ఇన్చార్జి మేనేజర్ మున్సిపల్ సిబ్బంది సెంటర్ ఇన్స్పెక్టర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడకండి. పంటలను కాపాడి తీరుతాం...

ఆత్మకూర్ నవంబరు4, ప్రభాతవార్త: మక్తల్ నియోజకవర్గం లోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ మరియు పడకూడదని పంటలను కాపాడే బాధ్యత రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి దేనని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆత్మకూర్ పిఏసిఎస్ అధ్యక్షులు గారి కృష్ణమూర్తి తదితరులు అన్నారు. బుధవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయం నందు ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూరాల ఆయకట్టు రైతాంగం రైతులు పండించిన పంటను ప్రతి గింజనుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మధ్య దళారీలను నమ్మి రైతులు మోసపోకూడదని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువగా కొనుగోలు చేసిన పక్షంలో ప్రైవేటు వ్యాపారస్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని జూరాల ప్రధాన ఎడమ కాలువ ఆయకట్టు రైతాంగం ప్రతి ఒక్కరూ ప్రభుత్వము ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే వరి ధాన్యాన్ని విక్రయించాల్సిందిగా వారు సూచించారు. ఆత్మకూరు మండలంలోని రేచింతల మరియు జూరాల తదితర గ్రామాల్లో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులకు అందుబాటులో ఉండే విధంగా అవసరమైన మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లుగా వారు సూచించారు. రాష్ట్ర పాడి



పిఏసిఎస్ కార్యాలయం ముందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం

ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి రైతులను కాపాడేందుకు అని చర్యలు తీసుకుంటున్నారని ప్రతిపక్ష పార్టీల నాయకులు మాత్రం తగిన సూచనలు సలహాలు ఇవ్వకుండా రైతులను తప్పుదోవ పట్టించేందుకు అనవసర రాజకీయాలు మాట్లాడడం ఇకనైనా మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్లు స్పందించాలని పిలుపు

కేటిదొడ్డి మండలంలో తక్కువగా గ్రాడ్యుయేట్

ఓట్ల నమోదు : తహశీల్దార్ ఆవేదన

కెటిదొడ్డి నవంబరు4,ప్రభాతవార్త: "ఎమ్మెల్సీ" గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబంధించి కాలూరుతిమ్మనదొడ్డి (కెటిదొడ్డి) మండలంలో ఇప్పటివరకు కేవలం 628 మంది మాత్రమే రిజిస్టర్ చేసుకున్నారని తహశీల్దార్ ఎన్.కరుణాకర్ తెలిపారు. సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లాలోని మిగిలిన మండలాలతో పోల్చుకుంటే కెటిదొడ్డి మండలంలో నమోదు చాలా తక్కువగా ఉంది. మండలంలో అర్హులైన గ్రాడ్యుయేట్ల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, నమోదు తక్కువగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 అక్టోబర్31లోపు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా"ఎమ్మెల్సీ" ఓటు కోసం రిజిస్టర్ చేసుకోవాలి. అర్హులైన ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుకు రావాలి. మన మండల ప్రతిష్టనుకాపాడాలని తహశీల్దార్ ఎన్.కరుణాకర్ పిలుపునిచ్చారు.అర్హులైన గ్రాడ్యుయేట్లు తమ వివరాలతో తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

నూతన కార్యవర్గానికి అభినందనలు

అధ్యక్షుడిగా మోహనాచారి.. ప్రధాన కార్యదర్శిగా నవీనాచారి

వనపర్తి, నవంబరు 4, ప్రభాతవార్త : వనపర్తి పట్టణ స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడిగా గన్నోజు మోహనాచారి, ప్రధాన కార్యదర్శిగా నవీనాచారి ఎన్నికైన సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బులియన్ మర్చంట్ ఉపాధ్యక్షుడు, స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు, వనపర్తి జిల్లా బీజేపీ వాణిజ్య సెల్ కన్వీనర్ కొండోజు గోపీనాథ్ హర్షం వ్యక్తం చేశారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వర్ణకార సంఘం అభివృద్ధికి, స్వర్ణకారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తన ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పీఎం శ్రీ కబడ్డీ పోటీలకు అమరచింత హైస్కూల్ విద్యార్థులు



పీఎం శ్రీ కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

అమరచింత నవంబరు4,ప్రభాతవార్త:వనపర్తి జిల్లాలో నిర్వహించిన పిఎంశ్రీ హైస్కూల్ కబడి పోటీలలో అమరచింత జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు రవి, వినయ్ కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచి ఈనెల ఐదున హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి పీఎం శ్రీ కబడ్డీ పోటీలకు ఎంపికైన రవి,వినయ్‌లను ఎస్‌జిఎఫ్ ఆర్గనైజేషన్ కార్యదర్శి, కుమార్, అమరచింత మండల ఫిజికల్ డైరెక్టర్ మధు, రవి కిరణ్ గౌడ్, కబడ్డీ కోచ్ రవి దలాల్, జిలాని, కాసిం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం రవి, వినయ్‌లను అభినందించారు.

జిల్లా బీజేవైఎం కార్యదర్శిగా కే.సుమన్

మాగనూరు,నవంబరు 4 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా బీజేవైఎం కార్యదర్శిగా కదుమూ

అస్మిత ఖేలో ఇండియా మహిళా ట్రాక్ సైక్లింగ్ పోటీలు

మక్తల్,నవంబరు4 ప్రభాతవార్త :రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి.విజయ కాంతారావు ఆదేశాల మేరకు మక్తల్‌లో అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ ట్రాక్ సైక్లింగ్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. మక్తల్ ఎల్లమ్మ కుంట కొత్త గార్లపల్లి రోడ్డులో నిర్వహించిన 500 మీటర్లు, 1 కి.మీ. పోటీలను జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం, చైర్మన్ డాక్టర్ మణికంఠ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ పోటీలలో వివిధ జిల్లాల నుంచి 176 మంది బాలికలు, మహిళలు పాల్గొని నారీ శక్తిని ప్రదర్శించారు. ప్రతిభ చూపిన రైడర్లను జాతీయ స్థాయికి ఎంపిక చేసి, ఈ నెల 15 నుంచి 17 వరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వెలోడ్రమ్ సైక్లింగ్ అకాడమీలో జరిగే జాతీయ పోటీలకు పంపుతామని బి. గోపాలం తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ గ్రామీణ ప్రాంత క్రీడా ఆణిముత్యాలను వెలికితీసి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందేలా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జి. శివకుమార్, పీఈటీలు, మెడికల్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మహిళా ట్రాక్ సైక్లింగ్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

కొడవలితో బెదిరించి బంగారు ఆభరణాల దోపిడీ

మహిళను బాత్‌రూమ్‌లో బంధించి పరారీ

వనపర్తి క్రైం, నవంబరు 4, ప్రభాతవార్త : వనపర్తి పట్టణంలోని బసవన్నగడ్డలో బుధవారం రాత్రి దోపిడీ ఘటన కలకలం రేపింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళను కొడవలితో బెదిరించిన గుర్తుతెలియని వ్యక్తి బంగారు ఆభరణాలను అపహరించాడు. బాధితురాలు విమల ఫిర్యాదు ప్రకారం రాత్రి 8.25 గంటల సమయంలో ఆమె భర్త బయటకు వెళ్లాడు. దీంతో ఇంటి సమీపంలోని దుకాణం షట్టర్‌ను తాళం వేయకుండా మూసి ఇంట్లోని హాలులో ఉంది. ఈ క్రమంలో రాత్రి 8.30 గంటల ప్రాంతంలో 40 నుంచి 45 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి తలపై టోపీ, ముఖానికి మాస్క్ ధరించి ఇంట్లోకి ప్రవేశించాడు. చేతిలోని కొడవలితో బెదిరించి బంగారు ఆభరణాలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. భయాందోళనకు గురైన విమల చెవికమ్మలు, మెడలోని పుస్తెల తాడును తీసి ఇచ్చింది. వాటిని తీసుకున్న నిందితుడు ఆమెను బాత్‌రూమ్‌లోకి నెట్టి బయట నుంచి గడియ పెట్టి పరారయ్యాడు. అనంతరం ఇంటికి వచ్చిన భర్త తలుపు తెరవడంతో బాధితురాలు జరిగిన విషయాన్ని వివరించింది.నిందితుడు సుమారు 4.5 తులాల పుస్తెలతాడు, అరతులం బరువున్న చెవికమ్మను అపహరించుకెళ్లినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. మొత్తం ఐదు తులాల వరకు బంగారం చోరీకి గురైనట్లు తెలిపింది. నిందితుడిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరింది.

రీసర్వే పనులు వేగవంతం చేయాలి

గద్వాల నవంబరు 4,ప్రభాతవార్త : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీసర్వే పనులను ఎలాంటి తగాదాలకు ఆస్కారం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు.మల్దకల్ మండలంలోని బూడిదపాడు గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను అదనపు కలెక్టర్ మధుమోహన్ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే పనుల పురోగతిని సమీక్షించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహణ తీరును, సంబంధిత రికార్డులను పరిశీలించి, పనుల అమలులో ఎదురవుతున్న అంశాలపై అధికారులతో చర్చించారు. పునఃసర్వే ప్రక్రియను పారదర్శకంగా, సమన్వయంతో నిర్వహిస్తూ, నిర్దేశిత లక్షా్యల మేరకు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రీ సర్వేతో భూ తగాదాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వేకు లైసెన్స్ సర్వేయర్ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో సర్వే ఏడి నూకరాజు, మల్దకల్ తహసీల్దార్ ఝాన్సీ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రీ సర్వే పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మధు మోహన్

రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటాలి..

మరికల్, నవంబరు 4 ప్రభాతవార్త : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రీడాకారులు తమ సత్తా చాటి, పతకాలను సాధించాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ కార్యదర్శి ఎం.రామ్మోహన్ గౌడ్, డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా మరికల్ పట్టణంలోని రిషి ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీలను నిర్వహించి, అండర్ 14, అండర్ 17, అండర్19 జట్ల ఎంపికలను చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన దాదాపు 150 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. అండర్ 14 రాష్ట్ర స్థాయి పోటీలు కామారెడ్డి జిల్లా కేంద్రంలో, అండర్ 17 రాష్ట్ర స్థాయి పోటీలు ఖమ్మం జిల్లా కేంద్రంలో, అండర్ 19 రాష్ట్ర స్థాయి పోటీలు నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలం కొండాపూర్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు జరిగే ఈ పోటీలకు ఎంపికైన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందిస్తున్నామని, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు శెట్టి రమేష్, మరికల్ ఎస్సై రాంలాల్ నాయక్, మరికల్ సర్పంచ్ గూప చెన్నయ్య, ఉపసర్పంచ్ ఖాజా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు హరీష్ చారి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, వార్డు సభ్యులు అశోక్, ఆంజనేయులు, పిడి వెంకటేష్, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



హాజరైన క్రీడాకారులు

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దామరగిద్ద, నవంబరు 4, ప్రభాతవార్త: మండలంలోని రైతుల సౌకర్యార్థం కొరకు బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఎనిమిది గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కందెన్‌పల్లి,మాలెడ్డిపల్లి, లోకుర్తి, నర్సాపూర్, అన్నసాగర్, మొగుల్మడక,గత్ప,ఉల్లిగుండం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ కొనుగోలు సేవలను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఈదప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బర్ల ఆనంద్, జిల్లా కార్యదర్శి ఖాజామియా బాల్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు అంజిల ప్ప,శ్వేతాశివకుమార్,రాజు, రాములు,ఆవుటి మల్లమ్మ,ప్రజాప్రతినిధులు,ఐకేపీ ఏపీఎం అంజిలయ్య, సీసీలు అంజిలప్ప, కిష్టప్ప, హన్మంత్, ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ అవుటి మల్లమ్మ

నవాబుపేట మండల చిరకాల కోరిక నెరవేరేనా..!

మైసమ్మ ఆలయ చైర్మన్ పదవి మండల వ్యాప్తంగా ప్రకటించాలి

కొన్నేళ్లుగా ఒకే గ్రామానికి పదవి..

మిగతా గ్రామాలకు అవకాశం ఎప్పుడు?

చర్చనీయాంశంగా మారిన మైసమ్మ ఆలయ చైర్మన్ పదవి..

నవాబుపేట,నవంబరు 4, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన శ్రీశ్రీ పర్వతాపూర్ మైసమ్మ ఆలయ చైర్మన్ పదవి కేటాయింపుపై మండల వ్యాప్తంగా చర్చ జోరందుకుంటోంది. కొన్ని సంవత్సరాలుగా ఈ పదవి కేవలం కాకర్లపాడు గ్రామస్తులకే కేటాయించడం ఎంతవరకు సమంజసమని పలువురు మండల నాయకులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ చైర్మన్ పదవిని మండల వ్యాప్తంగా ప్రకటించాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ ఆధీనంలో దేవాలయం కార్యక్రమాలను నడుస్తున్న కూడా, గ్రామస్తులు గ్రామ పెద్దలు గ్రామ నాయకులకి పదవులు కట్టబెట్టడం సమన్యాయానికి తొర్లు పొడిచేలా ఉందని మండల వ్యాప్తంగా ప్రజలు అభిప్రాయం పడుతున్నారు.మైసమ్మ ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుండగా, ఆలయ నిర్వహణ బాధ్యతలు చేపట్టే చైర్మన్ పదవి కూడా అందరికీ అందుబాటులో ఉండాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకే గ్రామానికి పదవిని పరిమితం చేయకుండా, మండలంలోని ఇతర గ్రామాల నాయకులు, భక్తులకు కూడా సేవ చేసుకునే అవకాశం కల్పిస్తే మరింత సముచితంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఒకే గ్రామానికి పదవి.. మిగతా గ్రామాలకు నిరీక్షణ....

కాకర్లపాడు గ్రామస్తులకే వరుసగా చైర్మన్ పదవి కేటాయించడంపై మండలంలోని ఇతర గ్రామాల నాయకుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. ఆలయఅభివృద్ధి,భక్తులసౌకర్యాలు,నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యతఇవ్వాలంటే మండలంలోని అన్ని గ్రామాలభాగస్వామ్యం అవసరమని పేర్కొంటున్నారు.పదవుల కేటాయింపులో గ్రామాల మధ్య సమతుల్యత పాటించాలని కోరుతున్నారు.



ఫతేపూర్ మైసమ్మ ఆలయ ముఖద్వారం

పారదర్శకతపై ఆరోపణలు.. అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి..

చైర్మన్ పదవి ఒకే గ్రామానికి పరిమితం కావడం వల్ల ఆలయ నిర్వహణలో అక్రమాలకు తావు కలుగుతోందని కొందరు ఆరోపణలు చేస్తున్నారు.అయితే ఈఆరోపణలపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది.ఆలయ ఆదాయ,వ్యయాల వివరాలను పారదర్శకంగా నిర్వహిస్తూ,భక్తులందరికీ సమాన ప్రాధాన్యత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.మండలంలోని అన్ని గ్రామాల అభిప్రాయా లను పరిగణనలోకి తీసుకొని చైర్మన్ పదవిని కేటాయించే విధా నంపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించా లని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకే గ్రామానికి కాకుండా మండలంలోని ఇతర గ్రామాలకు కూడా అవకాశం కల్పిస్తే సామాజిక ఐక్యత పెరగడంతో పాటు ఆలయ అభివృద్ధికి మరింత మంది భాగ స్వాములు అయ్యే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.మైసమ్మ ఆలయ చైర్మన్ పదవి కేటాయింపులో మార్పులు చేసి, మండల వ్యాప్తంగా సమాన అవకాశాలు కల్పిస్తారా? లేక గతంలో కొనసాగిన విధానాన్నే కొనసాగిస్తారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

మూరుమూల ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్..?

-జనసేన పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జీ గుడిబండ రవి

భూత్పూర్,నవంబర్ 4,ప్రభాతవార్త : ఎవరికీ అందుబాటులో లేని మారుమూల ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం ఎంత వరకు సబబో ఈ ప్రాంత ఎమ్మెల్యే ఆలోచించాలని జనసేన పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జీ గుడుబండ రవి అన్నారు.బుధవారం ప్రభాతవార్తతో రవి మాట్లాడుతూ నాడు ఎమ్మెల్యే అధికారంలో లేనప్పుడు ఇక్కడ ఇంథనాల్ ఫ్యాక్టరీ వల్ల వ్యర్థపు పదార్థాలు,వాసన వల్ల ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయని,ఇంథనాల్ ఫ్యాక్టరీని వెంటనే మూసేయాలని ధర్నాలు నిర్వహించి,ఆందోళనలు చేసిన ఎమ్మెల్యే ఇప్పుడు ఎవరి ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని ఇంథనాల్ ఫ్యాక్టరీకి సమీపంలో పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నారో చెప్పాలని గుడిబండ రవి సూటిగా ప్రశ్నించారు. దాదాపుగా రు.170కోట్ల వ్యయంతో నిర్మించే ఈ స్కూల్



నిర్మాణం వెనక ఆంతర్యమేంటని ఆయన ప్రశ్నించారు.దేవరకద్ర నియోజకవర్గంలో దాదాపుగా యాభై కిలోమీటర్ల మేర రాకపోకలకు భూత్పూర్ నుంచి కొత్తకోట వరకు జాతీయ రహదారి ఉండగా,ఎమ్మెల్యే తన సొంతూరు వద్ద ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి పూనుకున్నారని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలుండగా ఎమ్మెల్యే దన సొంత మండలం,సొంత గ్రామం వద్ద ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించడం అధికార దుర్వినియోగమే అవుతుందని గుడిబండ రవి అన్నారు. అందిరికీ అందుబాటులో జాతీయ,జిల్లా రహదారులకానుకొని వందల సంఖ్యలో ప్రభుత్వ భూములుండగా,ఇవ్వన్ని పక్కనబెట్టి స్కూల్‌ను పొంత గ్రామంలో నిర్మించడం సబబైందికాదని పేర్కొన్నారు.ఇప్పటికైనా స్కూల్ నిర్మాణంపై పునరాలోచించాలని గుడిబండ రవి అన్నారు.

తెలుగుజాతి గర్వించదగ్గ కవయిత్రి మొల్ల విగ్రహ భూమిపూజ

వనపర్తి, నవంబరు 4 ప్రభాతవార్త : తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ తెలుగుజాతి గర్వించదగ్గ మహా రచయిత్రి అని మాజీ కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు కౌన్సిలర్ బొడ్డుపల్లి పరుశురాం, శ్రీరంగాపురం కుమ్మరి సంఘం నాయకుడు గోవిందు కొనియాడారు. నవంబర్ 11న వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మొల్లమాంబ విగ్రహ భూమిపూజ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా కుమ్మర కుటుంబాలన్నీ పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. శ్రీరంగాపురం మండలంలో బుధవారం కుమ్మర సంఘం అధ్యక్షులు, యువజన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నన్నయ్య ఆదికవి అయితే, మొల్ల ఆది కవయిత్రి అని పేర్కొన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో మొల్లకు ప్రత్యేక స్థానం ఉందని, రాజాస్థానాల అండ లేకుండానే అచ్చమైన తెలుగులో రామాయణాన్ని రచించి శ్రీరాముడికి అంకితం చేసిన ధీర వనితగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యే సరళమైన భాషలో రామాయణాన్ని రచించడం మొల్ల గొప్పతనమని కొనియాడారు. అలాంటి మహాకవయిత్రి మన కుల ఆడపడుచు కావడం కుమ్మర సమాజానికి గర్వకారణమన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా నవంబర్ 11న మొల్లమాంబ విగ్రహ



సమావేశంలో పాల్గొన్న కుమ్మర సంఘం నాయకులు

భూమిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిధిలోని కుమ్మర కుటుంబ సభ్యులు, కుల పెద్దలు, యువత, బంధుమిత్రులు అధిక సంఖ్యలో హాజరై కుల ఐక్యతను చాటాలని కోరారు.ఈ సమావేశంలో బొడ్డుపల్లి మన్యం, కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు శేఖర్, ఉపాధ్యక్షుడు ఎల్లస్వామి, యువజన అధ్యక్షుడు సురేష్, శ్రీరంగాపురం పట్టణ అధ్యక్షుడు తిరుపతయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణకు గ్రామపంచాయతీ శ్రీకారం

నవాబుపేట,నవంబరు 4 ప్రభాతవార్త :గ్రామంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గురుకుంటా గ్రామపంచాయతీ ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. బుధవారం గ్రామంలో వర్షపు నీటి సంరక్షణలో భాగంగా సోక్‌పిట్ (ఇంకుడు గుంతల) నిర్మాణ పనులను సర్పంచ్ ఎస్.రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ బోవళ్ల రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి ప్రారంభించారు. వర్షపు నీటిరు వృథా కాకుండా భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాలను పెంపొందించడం, నీటి వనరులను పరిరక్షించడం ఈ పనుల ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. గ్రామంలో నీటి సమస్యను తగ్గించేందుకు, భవిష్యత్తులో నీటి లభ్యతను మెరుగుపరిచేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.గ్రామంలో ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు సహకరించాలని సర్పంచ్ కోరారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీటి వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ప్రభుత్వం చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాలను గ్రామస్థుల భాగస్వామ్యంతో విజయవంతం చేస్తామని గ్రామ పంచాయతీ పాలకవర్గం తెలిపింది. పర్యావరణ పరిరక్షణ, భూగర్భ



ఇంకుడు గుంతల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

జలాల అభివృద్ధి లక్ష్యంగా గ్రామంలో మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీజ, కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, కారోబార్ శ్రీనివాస్, గ్రామ యువకులు గోవర్ధన్, అర్జునయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు రాణించాలి

ఉప్పునుంతల,నవంబరు4 ప్రభాతవార్త:ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాస్థాయిలో అండర్ 17 బాలబాలికలకు కబడ్డీ టోర్నమెంట్, రాష్ట్రస్థాయి ఎంపిక ప్రక్రియ కార్యక్రమం తమ గ్రామంలో నిర్వహించడం గర్వించదగ్గ విషయమని వెల్టూర్ సర్పంచ్ చింతోజు వెంకటేష్ అన్నారు.బుధవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి లో ఎఫ్ జి ఎఫ్ కబడ్డీ పోటీలు, రాష్ట్ర స్థాయి ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా అ పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు అధ్యక్షత న ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రామ సర్పంచు చింతోజు వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు విద్యార్థుల్లో ఉత్తేజం, ఐక్యమత్యం, మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని అన్నారు. జిల్లాలో చివరి ప్రాంతమైన వెల్టూరు గ్రామంలో బాలబాలికలకు జిల్లాస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీల టౌర్నమెంట్, రాష్ట్రస్థాయి ఎంపిక ప్రక్రియ నిర్వహించడం ఈ ప్రాంత వాసులకు ఆసక్తి కలిగే విధంగా క్రీడలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. మండలంలో వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ ల కృషి తో ఈ క్రీడలు నిర్వహించడం జరిగిందని, కబడ్డీ క్రీడలు నిర్వహించిన కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ క్రీడలకు పాల్గొన్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రీడాకారులకు, వారిని ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయ బృందానికి, వ్యాయామ ఉపాధ్యాయులకు సర్పంచు చింతోజు వెంకటేష్ అభినందనలు తెలిపారు. అనంతరం క్రీడాకారులకు కరచాలనం చేసి క్రీడలు ప్రారంభించారు.



మాట్లాడుతున్న సర్పంచ్ చింతోజు వెంకటేష్

పట్టుదలతో క్రీడల్లో నైపుణ్యత సాధించవచ్చు.....

జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మల్లేష్

తమ వ్యక్తిత్వంలో పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, క్రీడారంగంలో ఉత్సాహంగా పాల్గొని నైపుణ్యత సాధించవచ్చని జాతీయ కబడి క్రీడాకారుడు మల్లేష్ అన్నారు. తాను ఎంతో ఉత్సాహంతో కబడ్డీ టోర్నమెంట్లో పాల్గొంటూ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకుంటూ, జాతీయ స్థాయికి ఎదగడం జరిగిందని తనలాగా మీలో ఆనైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని క్రీడాకారులకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా చదువుతో పాటు క్రీడారంగం ఎంచుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో ప్రాధాన్యత ఇవ్వాలని తప్పటడుగులు వేసి అడుగులు వేసి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు . నేను మీలాగా కింది స్థాయి నుంచి స్థాయికి ఎదగడం కబడ్డీ క్రీడారంగం ఒకటేనని ఆయన సూచించారు. కబడ్డీ పోటీలు ఎక్కడ నిర్వహించిన తాను పాల్గొంటూ ఈస్థాయికి ఎదగడం జరిగిందని, ప్రస్తుతం ఇన్ కమ్ టాక్స్ ఆఫీసులో ఉద్యోగంచేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలకు బాలికల విభాగం 5 జట్లు, బాలుర విభాగం 5 జట్లు పాల్గొన్నట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ వివరించారు. కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఒలంపిక్ కురుమూర్తి గౌడ్, ఇంటర్నేషనల్ కబడ్డీ క్రీడాకారుడు గంగాధరి మల్లేష్, ఎల్బీ స్టేడియం కబడ్డీ కోచ్ జ్యోతిశ్వర్, గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్, ఉప సర్పంచ్ ఉప్పరి మల్లయ్య,స్థానిక నాయకులు భూషిరాజు మల్లయ్య, ఆయా జిల్లాల ఎస్ జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, వెంకటప్ప, నరసింహ, కురుమూర్తి, ఆ పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, గ్రామ యువకులు గుద్దటి బాలరాజు, సమ్మద్, శ్రీశైలం, ఉప్పరి బాలరాజు, శ్రీనివాసులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు

జిల్లా కలెక్టర్‌కు ఘన ఆహ్వానం

ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ ఈవో, గ్రామ పెద్దలు



జిల్లా కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న ఆలయ అర్చకులు

కెటిదొడ్డి నవంబరు 4, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా కాలూరు తిమ్మనదొడ్డి మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంట శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి, గ్రామ పెద్దలతో కలిసి బుధవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సన్మానించి, బ్రహ్మోత్సవాలకు సాదరంగా ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.పురేందర్ కుమార్, వెంకటాపురం గ్రామసర్పంచ్,ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చెట్టుకు ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

ఆర్థిక ఇబ్బందులా.. ఇతర కారణాలా?

వనపర్తి క్రైం,నవంబరు4 ప్రభాతవార్త:వనపర్తి మండలం కందిరీగ తండా గ్రామపంచాయతీ పరిధిలోని హమ్యతాండకు చెందిన ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది.హమ్యతాండకు చెందిన కేతావత్ సురేష్ (26), గోపాల్ కుమారుడు, ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో తండ శివారులోని హమ్య బావి గడ్డ వద్ద ఉన్న కానుగ చెట్టుకు ఉరేసుకుని మృతిచెందాడు.మృతుడి ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనేది తెలియాల్సి ఉంది. మృతుడి భార్య ఇస్లావత్ రమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రిషికేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కాలువ పూడ్చివేతతో రైతులకు ఇక్కట్లు



కాలువను పూడ్చి చిన్నపాటి పైపులను వేసిన దృశ్యం

బిజినేపల్లి,నవంబరు4 ప్రభాతవార్త: మంగనూరు గ్రామ పరిధిలో నూతన వెంచర్ నిర్మాణ పనుల్లో భాగంగా పాటు కాలువను పూడ్చివేయడంతో రైతులు, గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని చెప్పారు. మంగనూరు లట్టుపల్లి గ్రామాల మధ్య ఆర్ అండ్‌బి రోడ్డు పక్కనే ఇటీవలే నూతన వెంచర్ పనులు ప్రారంభించి రోడ్డుపక్కన ఉన్న కాలువను పూడ్చివేసినట్లు వార్డు సభ్యుడు గడ్డపార శివ తెలిపారు.కాలువను పూడ్చక్రమంలో చిన్నపాటి సైజు పైపులను వేసి చేతులు దులుపుకున్నట్లు ఆరోపించారు వెంచర్ పనులతో భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసిన సమయంలో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగి వర్షపు నీరు పంట పొలాల్లోకి చేరి పంటలక

శబరిమలకు పాదయాత్ర ప్రారంభం



అనిల్ స్వామిని సన్మానిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 4 ప్రభాతవార్త : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన అనిల్ స్వామి బుధవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి బీమపల్లికి బయలుదేరారు. డిసెంబర్9 వరకు మహా పాదయాత్ర ద్వారా శబరిమలకు చేరుకోవడం జరుగు తుందని ఆయన తెలిపారు. నియమ నిష్ఠలతో పాదయాత్రను పూర్తి చేయడం జరుగుతుందని బీమపల్లిలో ప్రారంభమయ్యే పాదయాత్ర డిసెంబర్ 9న శబరిమలకు చేరుకుంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.15వ సారి మాల ధారణ స్వీకరించడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ అధ్య క్షుడు సుందర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గురు స్వామి, శివ గురుస్వామి, అనిల్ గురుస్వామి, ప్రదీప్ గురుస్వామి, పలువురు గురుస్వాములు ,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఎఫ్‌జిఎఫ్ కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఎంపికైన విజేతలు

ఉప్పునుంతల, నవంబరు 4 ప్రభాతవార్త : మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అండర్ 17 కబడ్డీ జరిగిన పోటీల్లో గెలుపొందిన విజేతలు వీరే బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నాగర్ కర్నూల్ జిల్లా, ద్వితీయ స్థానంలో మహబూబ్ నగర్,బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో నారా యణపేట,ద్వితీయ స్థానంలో నాగర్ కర్నూల్ జిల్లా విజేత సాగించినట్లు క్రీడా నిర్వాహకులు పేర్కొన్నారు.గెలుపొందిన విజేతలకు గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్, కబడ్డీ క్రీడా నిర్వాహకులు షీల్డ్‌లు అందజేశారు.ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలో ని గుంటూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్, రాష్ట్రస్థాయి ఎంపిక ప్రక్రియకు సహకరించిన గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్, ఉపసర్పంచ్ ఉప్పరిమల్లయ్య,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు, గ్రామ యువకులకు,గ్రామస్తులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.
అన్నదాన కార్యక్రమం...జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలు, రాష్ట్ర స్థాయి ఎంపిక ప్రక్రియ కార్యక్రమానికి హాజరైన క్రీడా కారులకు, క్రీడా నిర్వా హకులకు, రాష్ట్రస్థాయి కబడ్డీ అసోసియేషన్ సభ్యులకు గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చి అన్నదానం చేయడం గర్వించదగ్గ విషయమని వారికి నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



మాట్లాడుతున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి, నవంబరు 4 ప్రభాత వార్త : కల్వకుర్తి మండలం ఎల్లి కట్ట గ్రామంలో హనుమాన్ దేవా లయం ,శివాలయం చెన్నకేశవ స్వామి దేవాలయాల పునర్ని ర్మాణంలో పైకప్పు (స్లాబ్) తన సొంత నిధులతో ఏర్పాటు చేసే నిర్మాణం పూజ కార్యక్రమంలో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ పాల్గొని పూజలు చేశారు. బుధవారం కల్వకుర్తి మండలం, కల్వకుర్తి మున్సి పల్ పరిధిలోని చేపట్టే పాలు అభివృద్ధి కార్యక్రమాలలో ఉప్పలవెంకటేష్ తన అనుచరులతో పాల్గొన్నారు.కల్వకుర్తి పట్టణంలో ఇటీ వల రోడ్డు ప్రమా దానికి గురైన జర్నలిస్టు శేఖర్ ని పరామర్శించి ఈ విద్యా సంవత్సరం వారి ఇద్దరి పిల్లల పాఠశాల ఫీజుని చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గతకొద్ది రోజులుగా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఉచితఓటర్ నమోదు కేంద్రంలో పరిశీలించి ఇంకా కూడా కల్వకుర్తి నియోజకవర్గం లోని పట్ట భద్రులు ఓటర్లు ఎవరైనా నమోదు చేసుకొని వాళ్ళు ఉంటే నమోదు చేసుకో వాలని ఉప్పల వెంకటేష్ పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతి నిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, కౌన్సి లర్లు, ఉప్పల వెంకటేష్ అభిమానులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

దామరగిద్ద, నవంబరు 4 ప్రభాతవార్త : పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాం ఠశాల, దామరగిద్దకు చెందిన పదో తరగతి వృత్తి విద్యా కోర్సు విద్యార్థులు ఐటీ టెక్నాలజీ, అగ్రికల్చర్ విభాగాల ఆధ్వర్యంలో జయప్రకాష్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆధునిక కాలంలో వివిధ కోర్సుల ప్రాధాన్యత, ఉన్నత విద్యకు అందుబాటులో ఉన్న అవకా శాలు, భవిష్యత్తులో ఉపాధి పొందేందుకు ఎంచుకోవాల్సిన రంగాలు, త్వరగా ఉద్యోగాలు సాధించాలంటే ఏయే నైపుణ్యాల్లో రాణించాలనే అంశాలపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు.ఆయా రంగాలకు సంబంధించిన ప్రాక్టికల్ అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం మానవతా విలువలు, ప్రకృతి పరిరక్షణ, ఆహార ధాన్యాలు,చిరుధాన్యాలు, సేంద్రియ ఉత్పత్తులు, వ్యవసాయం, సేంద్రి య ఎరువులు, ఔషధాలు, వనమూలికల ప్రాధాన్యతతో పాటు యోగా విశ్వ విద్యాలయాన్ని సందర్శించిపలు విషయాలను తెలుసుకున్నారు.ఈ సందర్శన విద్యార్థులకు విజ్ఞానంతో పాటు భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహన కల్పిం చింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సురేష్, వృత్తి విద్యా ఉపాధ్యాయులు ఏ.శంభులింగం, కనకప్ప, అనురాధ, ఎం.విజయ లక్షి ్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమిపూజ

పెబ్బేరు, నవంబరు 4 ప్రభాతవార్త: పెబ్బేరు మండల పరిధిలోని బుని యాదిపురం గ్రామంలో మహిళా సంఘాల అభివృద్ధి, మహిళల ఐక్యతకు వేదికగా నిలవనున్న మహిళా సమైక్య భవన నిర్మాణానికి బుధవారం ఘనం గా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయగౌడ్, ఎంపీడీవో వెంకటేష్, ఎంపీఓ రోజా ఏపీఓ నరసింహా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి, టీఏ యాదగిరి, కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ నిర్వహించారు. మహిళా సంఘాలకు ప్రత్యేక భవనం ఏర్పాటు కావడం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, గ్రామ అభివృద్ధి కార్యక్ర మాలు, మహిళల సాధికారతకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించ కోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం లీడర్స్ విజయలక్షి ్మ, రాణి, జ్యోతి, భాగ్యమ్మతో పాటు వార్డు సభ్యులు సహదేవుడు, రమేష్, సత్యం, అలీమా, మాబు, పెబ్బేరు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వనం రాములు, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, శెటమోని బాలరాజు గ్రామ పెద్దలు పెద్దరాముడు, బాలకిష్ట, శ్యాంసుందర్, అంజన్న, బసవరాజ, చిన్నరాముడు, ఏసన్న, బాలకురుమూర్తి, పాశం శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ మహిళలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సమైక్య భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రీ సర్వే వేగవంతం చేయాలి
- రైతుల సమక్షంలోనే భూముల కొలతలు
- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్

వనపర్తి, నవంబరు 4 ప్రభాతవార్త: భూ సమస్యలకు శాశ్వత పరిష్కా రంచూపేందుకు భూసమగ్రసర్వే కీలకమని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ అన్నారు. రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బుధ వారం వనపర్తి మండలం నాచహళ్లి, కొత్తకోట మండలం నాంచారమ్మ పేట, పుల్లారెడ్డికుంట గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వే రికార్డులు, ఇప్పటివరకు పూర్తయిన పనుల పురోగతిని తనిఖీ చేశారు. గ్రామస్తులు, రైతుల భాగస్వామ్యంతో సర్వే నిర్వహించాలని, ముందుగానే వారికి సమా చారం అందించాలని సూచించారు. ముఖ్యంగా భూముల కొలతలు చేపట్టే సమయంలో సంబంధిత భూ యజమానులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండేలా అవగాహన కల్పించాలన్నారు.



రీసర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

రైతుల సమక్షంలో సర్వే నిర్వహించడం వల్ల భవిష్యత్తులో భూ వివాదా లకు అవకాశం లేకుండా పారదర్శకమైన రికార్డులు రూపొందించవచ్చని పేర్కొన్నారు.రెవెన్యూ,సర్వే శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రీసర్వేను నాణ్యతతో పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో వన పర్తి తహసీల్దార్ రమేష్‌రెడ్డి, కొత్తకోట తహసీల్దార్ సుభాష్ నాయుడు, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిండి ప్రాజెక్టును అడ్డుకొని తీరుతాం

- శ్రీశైలం జలాశయం నుండి ఎన్ని టీఎంసీలు వాడుకున్నాము చెప్పాలి
- అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి
- ఎకరాకు 50 వేల పరిహారం అందించాలి
- బిఆర్ఎస్ యువనేత డా. నాగం శశిధర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ యువనేత డా. నాగం శశిధర్ రెడ్డి

నాగర్‌కర్నూల్, నవంబరు 4 ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని మండలా లను కరువు మండలాలుగా ప్రకటించాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ యువ నేత డా.నాగం శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాలను ఏ ప్రాతిపాదికన ప్రకటించారని ప్రశ్నించారు.రాష్ట్రంలో అన్ని మండలాలలో కరువు నెలకొని ఉందని వర్షాభావ పరిస్థితులు ప్రభుత్వ తప్పిదం వల్లసాగునీరు విద్యుత్ కొరతతో పంటలు ఎండిపోయి రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. పరిహారం అందించి రైతులతో పాటు కౌలు రైతులను కూడా ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కరువు నెలకొన్న ఒక్క మండ లాన్ని మాత్రమే కరువు మండలంగా ప్రకటించారని ఎమ్మెల్సీ ఎమ్మె ల్యేలు ఏం చేస్తున్నారని నిలదీశారు.శ్రీశైలం జలాశయం నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్ని టీఎంసీల నీటిని వినియోగించుకున్నదో బహిర్గతం చేయాలని కోరారు. గత ప్రభుత్వాలలో విద్యుత్ కొరత లేదని వివరించారు.కల్తీ విత్తనాలను విక్రయించిన వారిపై చర్యలు తీసు కోవాలని సూచించారు. ప్రభుత్వం తలపెట్టిన డిండి ప్రాజెక్టును అడ్డు కొని తీరుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీనియర్ నాయ కులు అర్థం రవి బాలాగౌడ్, లక్ష్మ య్య,కౌన్సి లర్ అర్జునయ్య, నాయ కులు భీముడు, భీమయ్య ,సత్యం, అహ్మద్, కరుణాకర్, విష్ణు చారి, డిష్ రాజు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ఖద్దర్ చొక్కాలకు ప్రాధాన్యతా?

- జెండా మోసిన కార్యకర్తలకు దక్కని గుర్తింపు!
- గ్రామస్థాయి నాయకుల్లో రోజురోజుకూ పెరుగుతున్న నిరుత్సాహం
- పార్టీ శ్రేణులను సమన్వయం చేసే నాయకుడే కరువయ్యారా?
- గ్రామగ్రామాన గ్రూపుల గోల వర్గపోరుతో సతమతం
- కొత్త, పాత నాయకుల మధ్య సమసిపోని విభేదాలు
- అధికారంలో ఉన్నా కార్యకర్తలకు అందని రాజకీయ ప్రాధాన్యం



వంగూరు, నవంబరు 4, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చినప్పటికీ గ్రామస్థాయిలో పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడిన కేడర్‌కు తగిన గుర్తింపు, ప్రాధా న్యం దక్కడం లేదనే అసంతృప్తి క్రమంగా పెరుగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగు తోంది. పార్టీ జెండాను భుజాన వేసుకొని, కష్ట కాలంలోనూ పార్టీ కార్యక్రమాలను ముందుండి నడిపించిన కార్యకర్తలకు కాకుండా, ఇటీవల పార్టీలోకి వచ్చిన కొత్త నాయకులకు ప్రాధాన్యం లభిస్తోందనే అభిప్రా యాలు కొందరు పాత కార్యకర్తల్లో వ్యక్తమవుతున్నాయి. గతంలో పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ గ్రామాల్లో కాంగ్రెస్ ఉనికిని కాపాడిన కార్యకర్తలు ఇప్పుడు తమకు తగిన గుర్తింపు లేదని ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు రాజకీయంగా ప్రాధాన్యం లభిస్తుందని, నామినేటెడ్ పదవులు, ఇతర అవకాశాల్లో గుర్తింపు ఉంటుందని ఆశించినప్పటికీ ఆ ఆశలు నెరవేరడం లేదనే అసంతృప్తి కొందరిలో కనిపిస్తోంది.
గ్రామాల్లో గ్రూపుల గోల.. సమన్వయం ఏదీ? : మరోవైపు గ్రామస్థాయి లో కొత్త, పాత నాయకుల మధ్య సమన్వయం కొరవ డటంతో వర్గ విభేదాలు తలెత్తుతున్నాయనే చర్చఉంది.ఒకే గ్రామంలో రెండు,మూడు వర్గాలుగా నాయ కులు విడి పోవడం, పార్టీ కార్యక్రమాలకు ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహ రించడం కార్యకర్తల్లో గందరగోళానికి దారితీస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. స్థానికం గా నెలకొన్న విభేదాలను పరిష్కరించి అందరినీ ఒకే తాటిపైకి తీసుకు వచ్చే నాయకత్వం అవసరమనే డిమాండ్ వినిపిస్తోంది.
కొత్త నాయకులకు ప్రాధాన్యం.. పాత కేడర్‌లో అసంతృప్తి: ఇటీవల ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు ప్రాధాన్యం పెరుగుతోందని, మొదటి నుంచి పార్టీని నమ్ముకొని పనిచేసిన వారిని మాత్రం పట్టించుకోవడం లేదని కొందరు కార్యకర్తలు వాపోతున్నట్లు సమాచారం. రాజకీయంగా ఎదగాలనే ఆశతో పార్టీ కోసం పనిచేసిన వారికి అవకాశాలు దక్కకపోతే భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలపై ఆసక్తి తగ్గే ప్రమాదం ఉందని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.
విభేదాలకు ఫుల్‌స్టాప్ పడేనా?: వంగూరు మండలంతో పాటు పరిసర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలంటే ముందుగా అంతర్గత విభేదాలకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్థాయి కార్యకర్తలతో సమావేశాలు నిర్వ హించి వారి సమస్యలు తెలుసుకోవడం, పాత, కొత్త నాయకుల మధ్య సమన్వయం తీసుకురావడం, పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని కార్యకర్తలు కోరుతు న్నారు.అధికారంలో ఉన్న సమయంలోనే కేడర్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉందని, లేకుంటే పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల్లో నిరుత్సాహం మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. మరి వంగూరు మండల కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత విభేదాలకు నాయకత్వం ఎప్పుడు పరిష్కారం చూపుతుంది? కొత్త, పాత నాయకులను కలుపుకొని పార్టీని ముందుకు నడిపిస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)



కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. అదేవిధంగా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. సైబర్‌క్రైమ్. జిఓవి.ఇన్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. సత్వరమే ఫిర్యాదు చేయడం ద్వారా మోసగాళ్ల ఖాతాలకు వెళ్లిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థినులకు సైబర్ నేరాల రకాలు, వాటి నుంచి రక్షించుకోవాల్సిన జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాలకు గురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ప్రదర్శించి వివరించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య,కళాశాల ప్రిన్సి పాల్, పోలీస్ అధికారులు, సిబ్బంది, సుమారు 2300 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

చెరుకు తోట దగ్ధం



ఖానాపూర్ శివారులో దగ్ధమవుతున్న చెరుకు తోట

ఆత్మకూర్ నవంబరు 4, ప్రభాతవార్త : ఆత్మకూరు మండలంలోని ఖానాపురం గ్రామ శివారులో బుధ వారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్‌తో జరిగిన ప్రమా దంలో గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి చెరుకు తోట పూర్తిగా దగ్ధం కావడంతో దాదాపు నాలుగు లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లుగా రైతు ప్రభాతవార్తతో వాపోయారు. ఖానాపూర్ శివారులోని హై టెన్షన్ వైర్లు వ్యవసాయ పొలాల మధ్య చాలా కింది భాగంలో ఉన్నఎంతో గడచిన కొద్ది నెలలుగా విద్యుత్ అధికారులకు సమాచారం అందజేసినప్పటికీ ఏమాత్రం నివారణ చర్యలు చేపట్టక పోవడం మూలంగానే విత్ ప్రమాదంలో తన పంట కోల్పోవాల్సి వచ్చిం దని ఆయన వాపోయారు. షార్ట్ సర్క్యూట్తో చెరుకు పంట కాలిపోతున్న విషయాన్ని తోటి రైతులు రవీందర్ రెడ్డికి సమాచారం అందజేయడంతో వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించగా హుటా హుటిన తరలివచ్చి చెరుకు పంట పూర్తిగా కాలిపోకుండా నివారించగలి గారని ఆయన తెలిపారు. విద్యుత్ ప్రమాదంలో నష్టపోయిన చెరుకు పంటకు ప్రభుత్వంఆదుకోవాలని లేనిపక్షంలో తాను తీవ్ర ఆర్థిక సంక్షో భంలో కూరుకుపోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనట్లుగా రైతు రవీందర్ రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు.

జన్మదిన వేడుకలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్

భూత్పూర్,నవంబరు 4, ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపాలిటీ నాల్గో వార్డుకు చెందిన జైదు గణేష్-సాహిత్యల కుమారుడు జైదు శ్రీహిత్ మొదటి పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ హాజరై చిన్నారి శ్రీహిత్ ఆశీర్వదించి బాలుడి తల్లితండ్రులకు శుభాకాం క్షలు తెలిపారు.నవీన్‌గౌడ్ వెంట కాంగ్రెస్ నాయకులు బోరింగ్ నర్సింహులు,పోలేపల్లి శివ,బజారు పరుశురాం,పులగుర్ల మల్లేష్, వంశీమోహన్‌రెడ్డి,వినయ్‌కుమార్,తమన్నగౌడ్ తదితరులున్నారు.



మినీ ట్యాంక్‌బండ్‌పై ఆకతాయి విధ్వంసం

◆ పోలీసులకు, మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు

మహబూబ్‌నగర్, నవంబరు 4, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ పట్టణం లోని మినీ ట్యాంక్‌బండ్‌పై గుర్తుతెలియని వ్యక్తి విధ్వంసానికి పాల్ప డ్డారు. ఇటీవలే మినీ ట్యాంక్ బండ్ పై ప్రారంభించిన మన మహా బూబ్‌నగర్ సైన్‌బోర్డు, అలాగే అక్కడ ఏర్పాటు చేసిన ఇతర సైన్‌బోర్డు లను ధ్వంసం చేశారు. బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని ఆకతాయి మినీ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన పార్కులో హల్‌చల్ చేస్తూసైన్ బోర్డులను ధ్వంసం చేశారు. సంఘటన సి.సి. టి .వి.ఫుటేజీ లో రికార్డ్ అయింది అనంతరం ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులకునగరపాలక సంస్థ కమిషనర్ రామా నుజులరెడ్డి ఫిర్యాదు చేశారు. కమిషనర్ ఫిర్యాదు మేరకు మహబూబ్ నగర్ వన్‌టౌన్ పోలీసులు మినీ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన సీసీ టీవీకెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టా రు.ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు పట్టణ సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన పార్కులు, సైన్‌బోర్డులు, ఇతర ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం బాధ్యతారాహిత్యమని అధి కారులు పేర్కొన్నారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను పరి రక్షించడంప్రతి ఒక్కరి బాధ్యత అని,ఇలాంటి విధ్వంసక చర్యలకు పాల్ప డేవారిపై కఠిన చర్యలుతీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.





రాళ్లతో ధ్వంసం చేస్తున్న ఆగంతకుడు

అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

- అంగన్‌వాడీ సరుకులు పక్కదారి పడితే కఠిన చర్యలు
- చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేయాలి
- చిన్నారులందరికీ ఆధార్ కార్డులు అందించేలా చర్యలు
- గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



సమావేశంలో మాట్లాడుతున్న గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల, నవంబరు 4, ప్రభాతవార్త: అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు సక్రమంగా పౌష్టికాహారం అందజేస్తూ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలు అంటే కేవలం పిల్లలకు పౌష్టి కాహారం, పూర్వ ప్రాథమిక విద్యను అందించడమే కాక చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను కూడా గమనించేలా అక్కడి ఉద్యోగులు విధులు నిర్వర్తించాల న్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో బరువు, ఎత్తు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి అవసరమైన చికిత్సతో పాటు ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. చిన్నారులకు కంటి, చెవి, ఇతరత్రా సంబంధ సమస్యలతో పాటు మానసిక పరిస్థితిపై పర్య వేక్షణ అవసరమన్నారు. జిల్లాలో కొంత మందికి మేనరిక వివాహాల కార ణంగా కూడా అంగవైకల్యం కలిగిన, బుద్ధిమాంద్యంతో బాధపడే చిన్నారు లు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల పైన ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో వచ్చే 20 రోజుల్లో పిల్లలందరికీ వివిధ పరీక్షలు పూర్తి చేసి నివేదికను అందజేయాలని ఆదేశించారు.పక్కా భవనాలను పూర్తిస్థాయిలో నిర్మించేందుకు కృషి. జిల్లా లో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలను విబిజి రాంజీ పథకంలో నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పక్కా భవనాలు అవసరమున్నచోట ప్రతిపాదనలు పంపితే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అధికారులు తరచూ అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని కేంద్రాలను తరచూ సందర్శిస్తూ పకడ్బందీగా నిర్వహించేందుకు తమ వంతుగా బాధ్యత వహించాలన్నారు. కేంద్రాలకు కుళ్లిన కోడిగుడ్లు సరఫరా చేస్తే తగు చర్యలు తీసుకుంటామని, లబ్ధిదారుల సంఖ్యకు సరిపోయేంత ఆహారాన్ని వండించి పెట్టాలన్నారు. అంగన్వాడి సరుకులను పక్కదారి పట్టించే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి. జిల్లాలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి అంగన్వాడి టీచర్లతో పాటు వివిధ శాఖల అధికా రులు బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే బాలల సంరక్షణ విభాగానికి తెలియజేయాలన్నారు. కేంద్రాల్లోని చిన్నా రులకు ఆధార్ ఎన్రోల్మెంట్ పూర్తి స్థాయిలో జరగలేదని, పూర్తిస్థాయిలో ఆధార్ కార్డులు